క్లుప్తంగా

సందడిగా వీడ్కోలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రతినిధులు

విశాఖ విద్య: ఎస్‌వీడీ శాంతినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధులు అలీ, లతా సువర్ణ, సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు చక్కటి లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాధించేలా కృషిచేయాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మల్కాపురం: మల్కాపురం సమీపంలోని గాం. దీజీవీధి వినాయక సేవా సంఘం శుక్రవారం నూతనంగా ఏర్పడింది. నూతన సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా శీర శ్రీనివాసరావుయాదవ్, అధ్యక్షుడుగా సర్వసిద్ధి పైడిబాబుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా చట్టి వెంకటసూరి అప్పారావుయాదవ్‌లతో పాటు కోశాధికారిగా గొంప శంకర్‌రావుయాదవ్ తదితరులను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు. వచ్చే నెల 14వ తేదీన నూతన సంఘం ఆధ్వర్యంలో మల్కాపురం గ్రామదేవత మరిడిమాంబ పండగను ఘనంగా నిర్వహించనున్నట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు.

చురుగ్గా ఓటరు జాబితా పరిశీలన

సింధియా: జీవీఎంసీ 40వ వార్డులోని పలు పోలింగ్‌బూత్‌ల పరిధిలో ఓటరు జాబితా పరిశీలన చురుగ్గా సాగుతోంది. వివిధ పోలింగ్‌బూత్‌ల పరిధిలో ఓటర్లు జాబితాను వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి నిశితంగా పరిశీలించారు. మృతి చెందిన, వలస వెళ్లిన, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు పక్కా ఆధారాలు తీసుకున్నారు.

ఆనంద్ గెలుపుతోనే అందరికీ ఆనందం



అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీధర్, కృష్ణ

విశాఖ విద్య: పశ్చిమ నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ నుంచిఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపుతోనే ప్రతిఒక్కరూ ఆనందగా ఉంటారని డిప్యూటీ మేయర్ జియ్యానిశ్రీధర్‌అన్నారు. జీవీఎంసీ52వవార్డు అంబేద్కర్‌కాలనీలో మార్కెట్ కమిటీచైర్మన్ బీఎస్ కృష్ణ తో కలసి శుక్రవారం విస్తృతంగా ప్రచారంనిర్వహించారు.వచ్చేఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆడారిఆనంద్‌కుమార్‌నుఎమ్మెల్యేగా, బొత్సఝాన్సీని ఎంపీగా గెలుపించుకోవాలనికోరారు.

సూర్యప్రభ వాహనంపై అప్పన్న తిరువీధి

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న సుదర్శన నారసింహ మహా యజ్ఞంలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామికి సూర్యప్రభ వాహనంపై తిరువీధి నిర్వహించారు. స్వామివారి ఉత్సమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవిలను ముస్తాబు చేసి సూర్యప్రభ వాహనంపై అధిష్టంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధిని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పులకించిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యులు, అర్చకులు, రుత్వికులు, పారాయణదారులు పాల్గొన్నారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అభివృద్ధి చేసి చూపిస్తా

- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- పాత గోపాలపట్నంలో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం



మహిళకు కరపత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న ఆనంద్‌కుమార్



పాతగోపాలపట్నంలో పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: 'పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా వచ్చి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేశాను. పాత గోపాలపట్నంలో స్థానికుల సమస్యలను పరిష్కరించాను. ఎమ్మెల్యేగా నన్ను ఆదరించి గెలిపించండి. అసలైన అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను' అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 91వ వార్డు పాత గోపాలపట్నంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా నిర్వహించారు. ఆయనను గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. గ్రామ కమిటీ సభ్యులు తమ మద్దతు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమం ఆద్యాంతం జన నీరాజనాలు, పూలమాలలు, హారతులతో సాగింది. స్థానిక రామాలయం, కృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత గోపాలపట్నంలోని ఇంటింటికీ ఆడారి ఆనంద్‌కుమార్ వెళ్లి ఎమ్మెల్యేగా తనని, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలించాలని అభ్యర్థించి, కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈ గ్రామానికి పలు మార్లు వచ్చానని గుర్తుచేశారు. స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించానన్నారు. ప్రతి వీధిలో పాడైన రహదారుల స్థానంలో కొత్తవి వేయించానని చెప్పారు. నూతన పింఛన్లు మంజూ చేయించానని తెలిపారు. సెంటు స్థలాలు మంజూరైన వారికి రిజిస్ట్రేషన్ చేయించిన ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల పట్టాలను, సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేయించి గృహప్రవేశాలు చేయించానని తెలిపారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ఆయనే సీఎం కావాలని ఆనంద్‌కుమార్ అన్నారు. మోసగాళ్ల కూటమి వస్తే వలంటీర్ -సచివాలయ వ్యవస్థను తీసేస్తారని, మళ్లీ జన్మభూమి కమిటీలు, టీడీపీ రౌడీలు రంగంలోకి వస్తారన్నారు. వారి మోసపూరిత మాటలను నమ్మితే ఎక్కడా అవినీతి, లంచాలకు తావులేకుండా నేరుగా మీ ఖాతాల్లోకి బటన్ నొక్కి నగదు జమయ్యే విధానం పోయి.. టీడీపీ జేబుల్లోకి సొమ్ము చేరడం, కొంత మిగిలితే మీ చేతికి వచ్చే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రజలకు మంచి చేసే వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఆడారి కోరారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు, పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌ఏ రెహమాన్, పేడాడ రమణికుమారి, వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, పాతగోపాలపట్నం గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

మల్కాపురం: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ముందంజలో ఉన్నారు. ఆయా వార్డుల కార్పొరేటర్లు,గృహసారథులు,సచివాలయాల కన్వీనర్లు,ముఖ్య నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఆనంద్‌కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలా రమాకుమారి శుక్రవారం 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్యతో కలిసి పిలకవానిపాలెంలో.. 60వ వార్డు ఇందిరా కాలనీలో కార్పొరేటర్ పీవీ సురేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు హయాంలో ఈ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని, జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఎలా భరోసా కల్పించారో వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి,వార్డు పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు (పాడుగు రాజు), 60 వ వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్,కనక మహాలక్ష్మి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ మళ్ల ధనలత,పార్టీ నగర కార్యదర్శి శరగడం పత్నిరావు పాల్గొన్నారు.

57వ వార్డులో..

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు ఆశవానిపాలెం, 104 ఏరియా శ్యామ్‌నగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా శుక్రవారం వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి ఆధ్వర్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణకుమారి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలతో కొంత సేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అప్పలరాజు, 52,56,57 వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా ఎర్నికుమార్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంగల ఈశ్వరరావు, జిల్లా యూత్ కార్యదర్శి రేసపు శ్రీనువాసరెడ్డి పాల్గొన్నారు.



పిలకవానిపాలెంలో ప్రచారం చేస్తున్న యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



60వ వార్డులో ప్రచారం చేస్తున్న రమాకుమారి తదితరులు



ఆనంద్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న పాత గోపాలపట్నం గ్రామ కమిటీ సభ్యులు



ఆశవానిపాలెం ప్రచారంలో కార్పొరేటర్ ముర్రు వాణి, ఆడారి మాలతి, పేడాడ రమణకుమారి

వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటాం..



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్, మాజీ ఎమ్మెల్యే గురుమూర్తిరెడ్డి

ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన రెడ్డి కులస్తులు

మల్కాపురం: తామంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తామని.. ఆడారి ఆనంద్‌కుమార్ విజయానికి కృషి చేస్తామని 61వ వార్డు మల్కాపురం ప్రాంత రెడ్డి కులస్తులు వెల్లడించారు. రాష్ట్రానికి మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూసుకునేందుకు తమ వంతు సహకారం ఓటు ద్వారా చూపిస్తామని స్పష్టం చేశారు. 61వ వార్డు మల్కాపురం ప్రాంత రెడ్డి కులస్తుల సంఘం ఆధ్వర్యంలో రెడ్డివీధి వద్ద శుక్రవారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ,మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, 61,62వ వార్డుల కార్పొరేటర్లు కొణతాల సుధ,బల్లా లక్ష్మణరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పలు సేవలను వివరించారు.జగన్‌ను నమ్ముకుంటే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని,అదే చంద్రబాబు లేదా పవన్‌కల్యాణ్‌లను నమ్ముకుంటే జీవితాలు అంధకారమేనన్నారు. ప్రజలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్ నేడు జనంలోకి నేడు జగన్ ఒంటరిగా వెళ్లగలుగుతున్నారని చెప్పారు. అందుకే ఆయన ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో రెడ్డి కుల సంఘం ప్రతినిధులు,పెద్దలు పాల్గొన్నారు.

'ఆడారి' విజయానికి కృషి



మాట్లాడుతున్న 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

సింధియా: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ వస్తేనే ప్రజల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారవుతాయని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించుకోడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు పిలుపునిచ్చారు. వార్డులోని అల్లూరి సీతారామరాజు కాలనీ 145 పోలింగ్ బూత్‌కు చెందిన మహిళా ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనన్నారు. ఈ విషయాన్ని ప్రతి కుటుంబానికి వివరించి, సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించిలా మహిళా కార్యకర్తలంతా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వార్డు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన సదస్సు రేపు

గోపాలపట్నం: గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో ఆదివారం మధుమేహంపై సదస్సు నిర్వహించనున్నట్టు బెహరా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ బెహరా రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య నిపుణులు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. మధుమేహం వచ్చిన వారు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాయామం వంటి పలు అంశాలను వివరిస్తారని చెప్పారు. మధుమేహం ఉన్న గర్భిణులకు డాక్టర్ ప్రావీణ్య కౌన్సెలింగ్ ఇస్తారని పేర్కొన్నారు. మధుమేహం ఉన్న వారు హాజరు కావాలని కోరారు.

ఏసు త్యాగం ప్రపంచానికే ఆదర్శం



జయప్రకాష్‌నగర్ ఎరుసలేమ్ చర్చిలో సందేశమిస్తున్న ఏంజిల్ బ్లెస్సీ



లక్ష్మీనగర్ ఈ బ్లాక్ చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

గోపాలపట్నం: ఏసు త్యాగం ప్రపంచానికే ఆదర్శనీయమని ప్రార్థనా మందిరాల కాపరులు కీర్తించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని పలు చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జయప్రకాష్‌నగర్ ఎరుసలేమ్ ప్రార్థనా మందిరం సంఘ కాపరి సిస్టర్ పీస్ ఏంజిల్ బ్లెస్సీ ఏసు క్రీస్తు గొప్పతనాన్ని వివరించారు. లక్ష్మీనగర్ ఈ బ్లాక్‌లోని లైఫ్ ఛేంజింగ్ రివైవల్ సెంటర్‌లో సంఘ కాపరి సిస్టర్ షీలా ఫాల్ మాట్లాడుతూ మానవాళి పాపాలను తొలగించేందుకు క్రీస్తు రక్తాన్ని చిందించి త్యాగం చేశారన్నారు. ఉపవాస దీక్షల్లో ఉన్న భక్తులకు మజ్జిగ, మంచినీరు అందించి దీక్షలను విరమింపజేశారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. క్రీస్తు సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 60వ వార్డు వాయుపుత్రకాలనీలో నిర్వహించిన ప్రార్థనల్లో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పాల్గొన్నారు. క్రీస్తును నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్,ఉద్దా భాస్కర్,మళ్ల ధనలత,గుంట సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న రమాకుమారి

వైభవంగా సత్తెమ్మతల్లి పండగ మహోత్సవం





అలంకరణలో సత్తెమ్మతల్లి, అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లో కొలువైన సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవంలో భాగంగా ఉదయం సత్తెమ్మతల్లి వేపచెట్టును భక్తులు పసుపు కుంకుమలతో అలంకరించారు. మహిళా భక్తులు ఊరేగింపుగా ఇళ్ల వద్ద నుంచి తీసుకొచ్చిన పూజా సామగ్రితో వేపచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడిలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి దీపాలంకరణ వేడుక జరిగింది. శనివారం అమ్మవారికి పసుపు కుంకుమలతో అభిషేకం, సాయంత్రం 3 గంటల నుంచి అమ్మవారి ఊరేగింపు ఉంటుంది. 31న అమ్మవారి ఘటాల ఊరేగింపు, సాయంత్రం 4 గంటలకు పరస మహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాకానినగర్, బుచ్చయ్య నగర్, కనకమహాలక్ష్మి నగర్, విమాన్ నగర్, వినోద్ నగర్, సాకేతపురం, దుర్గాపురం గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి దర్శనానికి రానున్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకుడు సమ్మెట్ల రామకృష్ణ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన శ్రేణులు

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డుకు చెందిన 50 మంది జనసేన కార్యకర్తలు, అభిమానులు పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విధానాలు నచ్చాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతంగా పాలన అందించారన్నారు. కూటమి వల్ల ఓటమే తప్ప.. పవన్ కల్యాణ్‌కు మేలు జరగదని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఆనంద్‌కుమార్ గెలుపు కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తామన్నారు. ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మంచి చేసే వారికి ప్రజల మద్దతు ఉంటుందన్నారు. యువతకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పశ్చిమ ఎన్నికల పరిశీలకులు ఎస్.ఎ. రెహమాన్, పేడాడ రమణికుమారి, వార్డు నాయకులు మళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన కార్యకర్తలతో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎన్నికల పరిశీలకులు ఎస్‌ఏ రెహమాన్, పేడాడ రమణికుమారి

మహర్దశ

- ప్రగతి పథంలో 58వ వార్డు
- రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు
- సమస్యల పరిష్కారంపై ప్రజల హర్షం



నేడు: అద్దంలా ఎదురువానిపాలెం రోడ్డు



నాడు: ఎదురువానిపాలేనికి వెళ్లే రోడ్డు దుస్థితి

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ప్రగతి పథంలో దూసుకుపోతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ వార్డు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. వార్డులో సుమారు రూ.14 కోట్లతో అనేకఅభివృద్ధి పనులు చేపట్టారు. మరో రూ.10 కోట్లతో త్వరలో మరన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయి. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఇచ్చిన మాట ప్రకారం 58వ వార్డును అభివృద్ధి బాటలో నడిపించారు. మౌలిక సదుపాయాలు కల్పించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు, స్మార్ట్ స్కూళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజల సమస్యలు పరిష్కరించారు. ఇచ్చిన మాట ప్రకారం వార్డును అభివృద్ధి చేయడంతో స్థానిక ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వెచ్చించిన నిధులు.. చేపట్టిన పనులు

- రూ.1.50 కోట్లతో గుల్లలపాలెంలో ప్రధాన కాలువ నిర్మాణం.
- రూ.1.30 కోట్లతో ములగాడ విలేజ్‌లో గెడ్డ నిర్మాణం.
- రూ.1.20 కోట్లతో ములగాడలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం.
- రూ.25 లక్షలతో గొందేశివానిపాలెంలో బీటీ రోడ్డు నిర్మాణం.
- రూ.80 లక్షలతో ఏదురువానిపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణం.
- రూ.18.2 లక్షలతో గొందేశివానిపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.
- రూ.35 లక్షలతో ములగాడలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.
- రూ.75 లక్షలతో శ్రీనివాసనగర్ నుంచి శ్రీహరిపురం వరకు సీసీ రోడ్డు నిర్మాణం.
- రూ.52 లక్షలతో ములగాడ, ఉప్పర కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం.
- రూ.52 లక్షలతో ములగాడ, ఏదురువానిపాలెంలోని శ్మశానవాటికల అభివృద్ధి.
- రూ.3.3 కోట్లతో ములగాడ, పిలకవానిపాలెం, గుల్లలపాలెం ప్రాంతాల్లో స్మార్ట్ స్కూళ్ల నిర్మాణం.



ములగాడలో కొత్తగా నిర్మించిన ప్రధాన కాలువ



శ్రీనివాసనగర్‌లో కొత్తగా నిర్మించిన రహదారి

గెడ్డ సమస్యను పరిష్కరించారు



మా ప్రాంతంలో గెడ్డ సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడ్డాం. వర్షా కాలంలో నీరు పోయే మార్గం లేకమా ఏరియాలో రోజుల తరబడి నిలిచిపోయేది. బురద, మురుగు నీరు ఇళ్లలోకి చేరేది. ఈ సమస్యపై గత పాలకులకు అనేక మార్లు వివరించినా ఫలితం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సుమారు రూ.1.30 కోట్లతో పెద్ద గెడ్డను నిర్మించి సమస్యను పరిష్కరించారు.

– పెద్దాడ వెంకటరమణ, ములగాడ విలేజ్

అడగ్గానే సీసీ రోడ్డు నిర్మించారు



మా ప్రాంతంలోని ప్రధాన సర్వీస్ రోడ్డు చాలా అధ్వానంగా ఉండేది. రోడ్డుకు మరమ్మతులు చేయించమని గత పాలకులకు విన్నవించినా స్పందిన లేదు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మా ప్రాంతంలో పర్యటించిన ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఈ సమస్యను వివరించాం. రూ.80 లక్షలతో కొత్తగా సీసీ రోడ్డు నిర్మించి మా ప్రధాన సమస్యను పరిష్కరించారు.

– బాబ్జీ, ఏదురువానిపాలెం